

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట






### జిల్లాలో రాష్ట్ర కేంద్ర పథకాలను

# సమర్ధవంతంగా అమలు

- జిల్లా అభివృద్ధికి జిల్లా యంత్రాంగానికి ఎల్లవేళలా సహకారాలు అందిస్తున్న మీడియా కృషి
- కలెక్టర్ బాదావత్ సంతోష్
- నూతన సంవత్సరం సందర్భంగా మీడియాతో ప్రత్యేక మీట్ ద ప్రెస్



**నాగర్ కర్నూల్ జనవరి 2**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని, పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు తమ కర్తవ్యం గా భావించి పనిచేసే నిజమైన వ్యక్తులు జర్నలిస్టులని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ అన్నారు. జిల్లాలో ప్రజలను అధికారులను అప్రమత్తం చైతన్యపరచడంలో మీడియా ముఖ్యపాత్ర పోషించిందని కలెక్టర్ మీడియా ప్రతినిధులను అభినందించారు. యువత చెడుదారి పట్టుకున్న వారిని మంచి మార్గంలో నడిపే బాధ్యతను మంచి కథనలతో మీడియా తీసుకోవాలని కోరారు. జిల్లాలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాలను సమర్ధవంతంగా

- మిగతా 2లో..



### జనవరి 2 నుంచి 31 వరకు జిల్లాలో 30

# పోలీస్ యాక్ట్ అమలు

- శాంతిభద్రతల పరిరక్షణకై చర్యలు
- గుంపులుగా కూడరాదు, అనుమతి లేని ర్యాలీలు-ధర్నాలు నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ జనవరి 01**
**(ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడటంతో పాటు ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా జనవరి 2 ఉదయం 6 గంటల నుంచి జనవరి 31 సాయంత్రం 6 గంటల వరకు భారత పోలీస్ చట్టంలోని 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలవ్యవధిలో పట్టణాలు, గ్రామాలు, ప్రజాస్థలాలు, రహదారులు, కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను

- మిగతా 2లో..



### అటవీ శాఖ సిబ్బంది.. కృషితోనే

# అడవుల పరిరక్షణ

- నాగర్ కర్నూల్ జిల్లా డిఎఫ్ఓగా బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్ఎస్ రేవంత్ చంద్ర




### పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రణాళిక పై

# సమీక్షించిన కలెక్టర్

**నారాయణపేట**
**నియోజకవర్గం ప్రతినిధి**
**జనవరి 02 (ప్రజా జ్యోతి)**

పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రణాళిక ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష జరిపారు. సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయాలు మరియు గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే ఆ పథకం ఉదేశ్యం అని ఆయన తెలిపారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన రూపొందించిన ప్రణాళిక-అమలు తీరు గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పంటల సాగు విస్తీర?ం, పండించే

- మిగతా 2లో..



## తెలంగాణ స్పెషల్ పోలీస్ నుండి ఏఆర్‌కు కన్వర్షన్ పొందిన కానిస్టేబుల్స్‌కు ఘన వీడ్కోలు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 02:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం 10వ బెటాలియన్ 2013 బ్యాచ్‌కు చెందిన 9 మంది తెలంగాణ స్పెషల్ పోలీస్ టీజీఎస్పి కానిస్టేబుల్స్ పది సంవత్సరాల సర్వీసు విజయవంతంగా పూర్తి చేసుకుని కన్వర్షన్ ప్రక్రియలో భాగంగా జిల్లా ఆర్మ్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఏఆర్ కు వెళ్ళుచున్న సందర్భంగా శుక్రవారం రోజున బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు వారిని సన్మానించి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమాండెంట్ జయరాజు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ..తెలంగాణ స్పెషల్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహించిన సమయంలో వారు చూపిన క్రమశిక్షణ అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు ఏఆర్‌లో కూడా అదే బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు అంతేకాకుండా కుటుంబ సభ్యులు పిల్లలతో సుఖసంతోషాలుగా జీవిస్తూ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి వ ృత్తిపరంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పాణి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర్మారావు, నరసింహారాజు,శ్రీనివాసులు,ఆర్పి సింగ్,రాజేశం అధికారులు,సిబ్బంది పాల్గొని,కన్వర్షన్‌పై వెళ్లిన కానిస్టేబుల్స్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ఎస్పీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ సభ్యులు



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 02:**

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పి టి.శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టి. డబ్ల్యూ.జే.ఎఫ్ నూతన కమిటీ వారు అక్రిడేషన్ కమిటీ మెంబర్ కాశపోగు జాన్,జిల్లా అధ్యక్షుడు జి. వెంకటేశ్వర్లు,కార్యదర్శి డి.వెంకటాన్న, ఉపాధ్యక్షులు ఎం.రాముడు,జాతీయ కౌన్సిల్ నెంబర్ రాఘవ గౌడ్,ఈ సి మెంబర్లు శివ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం

**చిన్నంబావి జనవరి 2 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి : మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం ఫ్రైడే -డ్రైడే కార్యక్రమంలో ఇందుకు సంబందించిన పరిశుభ్రతకు సంబందించిన పనులన్నీ వర్కర్స్ పూర్తి చేయగానే ఇంచార్జి హాస్టల్ వెలేఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి విద్యార్థులతో సమావేశమై ఈనెల 10 నుంచి సుమారు వారం రోజుల పాటు ప్రభుత్వ స్కూళ్ళకి,హాస్టల్ లకి సంక్రాంతి సెలవులు ఉంటాయి.వార్షిక పరీక్షలు దగ్గరకొస్తున్నాయి.కాబట్టి,అన్ని తరగతుల విద్యార్థులు,మరీ ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులు సమయం వ ృథా చేయకుండా,ఇంటివద్దే శ్రద్దగా చదువుకుని మంచి మార్కులతో మెరిట్ సాధించాలి.ఒక్కసారి మీ తల్లితండ్రులను,బంధువులను గుర్తుకు తెచ్చుకోండి.వాళ్ళు ఆనాడు చదవక,ఈనాడు కూలీ,నాళి.చేసుకుంటూ,ఎండనక,వాననక అనేక కష్టాలు పడుతూ,మిమ్మల్ని చదివిస్తున్నారు.మీరు ఆలా కాకూడదు.వాళ్ళు పడుతున్న కష్టాన్ని,నష్టాన్ని గమనించి చక్కగా చదివి,మంచి ఉద్యోగం సంపాదించి ఉన్నత శిఖరాలను



అధిరోహించి పది మందికి ఆదర్శం కావాలి.మీ ఇంటిల్లిపాది జీవితాంతం సుఖంగా జీవించాలి.మీరు హాస్టల్లో ఉన్నంతవరకు చెట్లను కాపాడండి.అవి మీకే కాకుండా,రేపటి తరానికి వెలుగునిస్తాయి.ప్రతి ఒక్కరు నాకేం అనుకోకుండా,అందరూ చేయి,చేయి కలపి అభివ ృద్ధి సాధనలో ముందడుగు వేయాలి అన్నారు.ఈ కార్యక్రమ%శీ%లో ఇంచార్జి హాస్టల్ వెలేఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు,విద్యార్థులు,వర్కర్ నరేష్ పాల్గొన్నారు.

## యాసంగికి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో కలదు

మండల వ్యవసాయ అధికారి ఏ. డాకేశ్వర్ గౌడ్,



**చిన్నంబావి,జనవరి 2 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఏ. డాకేశ్వర్ గౌడ్ ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాసంగి సాగుకు అవసరమైన యూరియా రైతులకు సరిపడా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని తెలిపారు.ఫర్టిలైజర్ షాపులు మరియు గోదాముల్లో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించి, సరిపడా స్టాక్ ఉందని నిర్ధారించారు.యాసంగి పంటలకు అవసరమైన మేరకు యూరియా సరఫరా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు.రైతులు యూరియా కొనుగోలు సమయంలో తమ పట్టాదారు పాసు పుస్తకం మరియు ఆధార్ కార్డు తీసుకెళ్లి యూరియా బస్తాలు పొందవచ్చని సూచించారు.యాసంగిలో సాగు చేసే పంటల విస్తీరా?న్ని బట్టి మండలానికి మొత్తం 1850 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించామని పేర్కొన్నారు.రైతులు సింగిల్ విండో సొసైటీలు, ఆగ్రో సెంటర్లు, అలాగే ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల ద్వారా యూరియా పొందవచ్చని తెలిపారు. క ృత్రిమ కొరత స ృష్టించిన ఫర్టిలైజర్ డీలర్లపై ఎఫ్‌సీఓ ఆర్డర్స్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం



**చిన్నంబావి, జనవరి 02: (ప్రజాజ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నంబర్%--%1 గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవాన్ని ఘనంగా.నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.లబ్ధిదారులకు ఒక పూట భోజనం అందించడంతో పాటు, ఇంటికి తీసుకెళ్లే రేషన్ రూపంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.అంగన్‌వాడీ టీచర్ బి. గోవిందమ్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు శ్రీమంతం చేశారు తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే చిన్నారుల సరైన ఎదుగుదల కోసం పౌష్టికాహారం ఎంత ముఖ్యమో వివరించారు.స్థానిక సర్పంచ్ సకాలంలో హాజరు.కాలేకపోవడంతో ఆమె భర్త లక్ష్మయ్య, ఉప సర్పంచ్ ఎం. నరేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పనితీరును సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన%శీ% పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణులు, శిశువుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే లక్ష్మయ్య ఉప సర్పంచ్ ఎం నరేష్ యాదవ్ అంగన్‌వాడీ టీచర్లు బి. గోవిందమ్మ, అరుణ, ఆశా కార్యకర్తలు,గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కి ఘన స్వాగతం పలికిన ఎర్రవల్లి,ఇటిక్యాల మండల కాంగ్రెస్ నాయకులు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 02:**

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందరరేగా హైదరాబాద్ నుండి వస్తుండగా ఎర్రవల్లి చౌరస్తాలోఎర్రవల్లి,ఇటిక్యాల గ్రామాలవారు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు పెద్దదిన్నె గ్రామంలో వైకుంఠ ఏకాదశి నీ పురస్కరించుకుని జరుగుతున్న వేడుకలకు దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం రోజున ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి విచ్చేసి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ని సంపత్ కుమార్ దర్శించుకోవడం జరిగింది.సంపత్ కుమార్ కి దేవాలయ పురోహితులు పూర? కుంభంతో గణ స్వాగతం పలుకగా దేవాలయ కమిటీ సభ్యులు పూలమాలలు శాలువాతో సత్కరించడం జరిగింది.

అనంతరం ఆ గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ అభ్యర్థులను సంపత్ కుమార్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఇటిక్యాల మండల స్థాయి నాయకులు మరియు పెద్దదిన్నె గ్రామ సర్పంచ్ సుజాత మద్దిలేటి,ఉప



సర్పంచ్ మండల అధ్యక్షుడు రుక్మానంద రెడ్డి,ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్, సాతార్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జయచంద్ర రెడ్డి,స్వాములు, సోమిరెడ్డి,నర్సిరెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలల మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి.

### మండల విద్యాధికారి ఎన్. శంకర్

**సదాశివపేట జనవరి 2 ప్రజాజ్యోతి :-**

పాఠశాలలో విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్ల శుభ్రతను పరీక్షించే బాధ్యత ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ యొక్క ఏ ఏ పి సి చైర్మన్ మరియు గ్రామం యొక్క సెక్రటరీ పర్యవేక్షణలో మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. పాఠశాల పరిసరాలను తరగతి గదులను, ఆ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ తో మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని,పాఠశాల పని వేళలో స్కావెంజర్ పాఠశాలలోనే ఉండాలని. మండల విద్యాధికారి యన్ శంకర్ తెలియజేయడం జరిగింది. పర్యవేక్షణలో భాగంగా ఈరోజు ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్, ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు ఎస్సీ కాలనీ విద్యార్థుల విద్యా బోధన సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఎఫ్ ఎల్ ఎస్ 2026 ఎగ్జామ్కు సన్నిద్ధం చేయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి మరియు సుమాలిని , సి అర్ పి మల్లేశం పాల్గొన్నారు....

## ఎరువు బస్తాలు, స్టాక్ బోర్డును తనిఖీ చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్



**వెల్దండ( ప్రజా జ్యోతి) జనవరి 2:**

వెల్దండ మండల కేంద్రంలో ఆగ్రో రైతు సేవ కేంద్రాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఎరువు బస్తాల నిల్వలను మరియు స్టాక్ బోర్డు లో ఉన్న స్టాక్ ని సరి పోల్చేలా ఉండాలని వెల్దండ గ్రామాలలోని రైతులకి ఇబ్బందులు కలగకుండా బ్లాక్ మార్కెట్ ని నివారిస్తూ సరైన సమయంలో రైతులకు అందే విధంగా చూసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ కేంద్రాల నిర్వహకులకు సూచించారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ

### - పశు వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్



**వెల్దండ (ప్రజాజ్యోతి) జనవరి 2:**

శుక్రవారం వెల్దండ గ్రామంలోని గొర్రెలకు మరియు మేకలకు నట్టల నివారణ మందు త్రాగించడం జరిగింది. ఈ సందరరేగా పశువైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందు ఇవ్వడం వలన అంతర, బాహ్య పరాన్న జీవులు నశించి, శరీర బరువు పెరుగుతుందని తెలిపారు. రోగనిరోధక శక్తి పెరిగి, రక్తహీనత తగ్గడంతో పాటు మరణాల శాతం నియంత్రణలోకి వస్తుందని తద్వారా రైతులకు ఉత్పత్తి పెరిగి ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నామోని శ్రీనివాస్, వార్డు మెంబర్లు మరియు నాయకులు మసిగుండ్ల వెంకటేష్, పురుషోత్తం చారి, రమేష్, రషీద్, హమీద్, పుల్లయ్య, క ృష?, పాండు, శ్రీనివాస్ ,రామక ృష?,మల్లేష్ ,బడుక బీరేష్, ప్యాటా బీరయ్య పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ (ప్రజా జ్యోతి) జనవరి 2 :**

వెల్దండ మండలం నారాయణపూర్ తాండకు చెందిన రాత్లావత్ మధు నివాసంలో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సంఘటనా స్థలాన్ని స్వయంగా సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.మధు కు ధైర్యం చెప్పిన గోలి శ్రీనివాస్ రెడ్డి మానవతా ద ృక్పథంతో రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, గ్రామ నాయక్ శ్రీను, వార్డు సభ్యులు క ృష?, స్థానిక నాయకులు రవి, భుజంగం, రమేష్, ప్రసాద్, వినోద్, శ్రీధర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సరోజిని హాస్పిటల్ సౌజన్యంతో వైద్యం నిపుణులు ఉచిత వైద్య శిబిరం

**కొల్లాపూర్ జనవరి 2 ప్రజా జ్యోతి**

మునిసిపల్ పట్టణం వరిదేల షమీ వ ృక్షం ప్రాణంగాంలో పెబ్బేరు మండలం భరత్ రెడ్డి సరోజిని రజిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య నిపుణులు ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. పట్టణంలో ఉన్న ప్రజలకు వివిధ రకాల కు సంబంధించిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉచిత శిబిరం ఏర్పాటు. పట్టణ 13వ వార్డ పరిధిలో ఉన్న ప్రజలకు ఆధార్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య పట్టణ ప్రజలు శిబిరం వద్దకు వచ్చి డాక్టర్ల దగ్గర చేయించుకోగలరని 13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీష కోరారు. ప్రజలకు వివిధ రకాల రోగాలైన ఉన్న వారికి ఆరోగ్యశ్రీ ఉంటే చాలు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వైద్య నిపుణులు డాక్టర్ భరత కుమార్ రెడ్డి డాక్టర్ ముస్తాన్ వైద్య నిపుణులు తెలియజేశారు వివిధ శాఖ వైద్య సేవలు అందించడానికి క ృషి చేస్తామని డాక్టర్లు వివరించారు.




## రాచూర్ గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి

### పత్రం అందజేత... జర్నలిస్ట్ గంగధారి మల్లేష్ ముదిరాజ్



**వెల్దండ( ప్రజా జ్యోతి) జనవరి 2:**

వెల్దండ మండలం రాచూర్ గ్రామ పంచాయతీ అభివ ృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి, జర్నలిస్ట్ గంగదారి మల్లేష్ ముదిరాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందంరేగా, రాచూర్ గ్రామం నుండి మండల కేంద్రానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీ, ఐమాక్స్ లైట్లు, సీసీ రోడ్లు, దేవాలయాల అభివ ృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. రైతులకు సబ్సిడీ మీద స్ప్రింక్లర్ పైపులు మంజూరు చేయలని కోరారు. విడతల వారిగా గ్రామ అభివ ృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తాతానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారని మల్లేష్ తెలిపారు.

# ఎస్.బి.ఐ.ప్రాజెక్టు ఆధ్వర్యంలో టీబీ ముక్త్ క్యాంపు నిర్వహణ






**కొల్లాపూర్ జనవరి 2 ప్రజా జ్యోతి**
గ్రామాలలో ప్రజలకు టీబీ పట్ల అవగాహన పెంచేందుకు దాని నిర్ధారణ కొరకు మొబైల్ ఎక్స్ రే మిషన్స్ తో ఎస్.బి.ఐ. జీవనం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ కార్యక్రమం భాగంగా హెల్త్ క్యాంప్ ను పెంట్లవెల్లి మండల పరిధిలోని కొండూరు గ్రామంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ క్యాంపు ఎం.ఎల్.హ్.పీ. డాక్టర్ శ్రీశైలం నిర్వహించగా గ్రామంలో దాదాపు 150 మందికి పైగా క్యాంపులో వీరిలో 114 మందికి ఎక్స్ రే లు,115 మందికి షుగర్ర్. ఆర్.బి.ఎస్.బీపి నిర్ధారణ పరీక్షలు మిగతా వారికీ జనరల్ చెకప్ లు టీబీ ఫ్రోగ్రామ్ సూపర్ వైజర్ ముక్తార్,ఏ.న్.ఎం.పుష్పల.వ్యాధి నిర్ధారణ ఐన వారికి మందులతోపాటు ఉచితంగా న్యూట్రిషన్ కిట్లను అందించనున్నట్లు తెలిపారు.సర్పంచ్ కేతూరి ధర్మతేజ మాట్లాడుతూ. రోజు రోజుకు పెరిగిపోతున్న టీబి వ్యాధి పట్ల అప్రమత్తతతో గ్రామంలో మొబైల్ ఎక్స్ రే తో సహా ప్రజలకు అవగాహన కల్పించి చికిత్స అందించేందుకు కావలసిన పరీక్షలు నిర్వహించినందుకు ఎస్ బి ఐ జీవనం ప్రాజెక్టు సంస్థకు మరియు వైద్య సిబ్బందికి క ృతజ్ఞతలు తెలిపారు,రాబోయే రోజుల్లో గ్రామంలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ లు ప్రభాకర్,దివాకర్,సూఫీ కజీమ్,ఆశవర్కర్లు,ఎక్స్ రే టెక్నీషియన్లు,మరియు గ్రామ ఉపసర్పంచ్ రాముడు,వార్డు మెంబర్లు ఈశ్వరయ్య,దొబ్బలి వెంకటయ్య,నరేష్,సుధాకర్,సీనియర్ నాయకులు కూడెల్లి వెంకట్రాములు,రెడ్డి వెంకటేశ్వర్లు,సత్యం,మండ్ల కురుమయ్య.వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పూర్తి చేయించే బాధ్యత ముఖ్యమంత్రిది

**-నీటి ప్రాజెక్టులను సందర్శించాలి**
**-నీటి కోసం మరో ఉద్యమం**
**-పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు**
**-ఇప్పటికీ చేపట్టలే నీటి హక్కుల కోసం**
**-అందరం కలసి పోరాడుదాం**
**-టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు**
**-కారింగి బ్రహ్మయ్య**





**ప్రజాజ్యోతి జనవరి 2 ప్రజా జ్యోతి**
రెండు సంవత్సరాలైనా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి ఈ జిల్లా వాసి అయిన రేవంత్ రెడ్డి పై ఉందని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య అన్నారు ఈ రోజు నాగర్ పెంట వెల్లి మండల కేంద్రంలోని బ్రహ్మయ్య స్వగ ృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యువ నాయకులు కారింగి బ్రహ్మయ్య మాట్లాడారు నీటి హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనుల అలసత్వంపై జిల్లా యువ నాయకులు బ్రహ్మయ్య రాష్ట్ర ప్రభుత్వంపై ద్వజమెత్తారు.క ృషా?పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మాత్రమే నీటి హక్కు ఉంటుందని ఆ నీటిని తరలించడానికి ప్రభుత్వానికి కూడా హక్కు ఉండదా అనీ నీటి తరలింపులపై మరో మారు నీటి ఉద్యమం చేపడతానని ప్రాజెక్టులపై ఈ ప్రాంత ఎంపీలకు, ఎమ్మెల్యే,లకు ఎమ్మెల్సీలకు చిత్తశుద్ధి లేదని రెండు సంవత్సరాలు అయినా ప్రాజెక్టుల నీటి వ్యవస్థ కాలువల పనులు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టడంలో విఫలమయ్యారని కారంగి బ్రహ్మయ్య దుయ్యబట్టారు
వాస్తవంగా కల్వకుర్తి లో లిఫ్ట్ రెండు మోటార్లే పనిచేస్తున్నాయని మిగతా మూడు మోటర్లు ఎందుకు పనిచేయడం లేదని అవి ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు అదేవిధంగా వట్టెం రిజర్వాయర్ కుమ్మెర దగ్గర ఉన్న మోటార్లు కూడా రెండే పనిచేస్తున్నాయని అవి కూడా ఎందుకు పనిచేయడం లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రాజెక్టులపై వీరికి చిత్తశుద్ధి లేదని కేలైని సందర్శించాలని ఆ పనులు పర్యవేక్షించాలని హెలికాప్టర్ల పై తిరిగి సమీక్షలు చేస్తే తెలియదని భూమిపై నిలబడి ఆ ప్రాంతాన్ని సందర్శిస్తే వాస్తవాలు పనుల నిర్వహణ తెలుస్తుందని జిల్లా యువ నాయకులు బ్రహ్మయ్య వివరించారు నీటి పారుదల ప్రాజెక్టుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తముడే కాని పనివంతుడు కాదని అపహాస్యం చేశారు వాస్తవంగా నల్గొండ జిల్లాలో 14 లక్షల ఎకరాలకు సాగునీరు పారాల్సి ఉండగా 12 లక్షల ఎకరాలకు మాత్రమే పారుతున్నదన్నారు
కానీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 32 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా ఏడు లక్షలకు మొత్తంగా కూడా నీరు పారడం లేదని ఆయన వివరించారు ప్రజాప్రతినిధులు క ృషా? నీటిని ఇతర ప్రాంతాలకు ఎలా తరలిస్తారని డిండి ప్రాజెక్టుకు నీటిని ఎలా తీసుకువెళ్తారని జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని నిలదీశారు కుమ్మర మోటర్ల మునకపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.క ృషా? జలాల నీటి హక్కు పై ఈ ప్రాంత వాసులకే హక్కు ఉంటుందని నీటి రంగ నిపుణుడు గుల్హాటి కోస్తా కమిషన్ చెప్తున్నదని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు చట్టాలను చదవాలని ఆయన హితవు పలికారు నీటి హక్కుల కోసం నీటిని తరలించకుండా ఆపేందుకు అవసరమైతే మరో నీటి ఉద్యమం చేపడతానని అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానని జిల్లా యువ నాయకులు అన్నారు.టీఆర్ఎస్ పార్టీతో కూడా సంప్రదించి పోరాట కార్యక్రమాన్ని చేపడతానని ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై చేపడుతున్న పోరాటక్రమానికి తాను సంపూర? మద్దతు ఇస్తున్నానని కారంగి బ్రహ్మయ్య చెప్పారు.



## ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 02:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అనంతరం సంపత్ కుమార్ ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన నీటి పారుదల శాఖ సమావేశంలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొనటం జరిగింది.

# నారాయణపేట పట్టణంలో ఓపి సేవలు ప్రారంభం





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 02( ప్రజా జ్యోతి)**
పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నగర నడిబొడ్డున పాత బస్టాండ్ దగ్గర ఉన్న పాత ఏరియా ఆసుపత్రిలో ఓపి సేవలు ప్రారంభమయ్యాయి అత్యవసర సేవల కోసం జిల్లా ఆస్పత్రికి తరలించడం కోసం అంబులెన్సు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.అలాగే వైద్య పరీక్షల కోసం ల్యాబ్ మరియు మెడికల్ షాప్ కూడా అందుబాటులోకి తీసుకోవడం జరిగింది.ఎమ్మెల్యే డా చిట్టెం పరి?క రెడ్డి మరియు మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి క ృషి వలన నారాయణపేట జిల్లా కేంద్రంలోని పాత ఏరియా ఆసుపత్రి భవనానికి అర్బన్ హెల్త్ సెంటర్ ను తరలించి ఓపి సేవలు ప్రారంభించడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి నేడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో %ణవీనా% మోహన్ , %ఎణూ% కమిటీ సభ్యులు కోర్వర్ క ృష? , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు , %=ూా% మెంబెర్ పోషల్ రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబ్ అవుతున్న అమరవీరుల స్తూపం



**కొల్లాపూర్ జనవరి 2 ప్రజా జ్యోతి**

మున్సిపల్ పట్టణ ఆర్డీవో కార్యాలయం ముంగట ఉన్న అమరవీరుల స్థూపానికి చుట్టుముట్టు బెస్ట్ మెట్టు ఏర్పాటు అమరవీరుల స్తూపానికి కలర్లు వేసి ముస్తాబు అవుతున్న అమరవీరుల స్తూపం 13వ వార్డు వరిదల సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపానికి మంత్రి జూపల్లి క ృష్ణా?రావు లక్ష రూపాయలు అందజేశారు అనంతరం అమరవీరుల స్తూపానికి పనులకు 13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీష ఆధ్వరంలో అమరవీరుల స్తూపం పనులు జరుగుతున్నాయి. మేకల శిరీష మాట్లాడుతూ. ఆర్డీవో కార్యాలయం ముంగట ఉన్న అమరవీరుల స్థూపానికి మైనర్ పనులు ఉన్నందున సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపం రాకపోకల ప్రజలు అమరవీరుల స్తూపము నీటుగా లేదు అని సమాచారం ఉండగా ఇట్టి విషయాన్ని వార్డు కౌన్సిలర్ గా మంత్రి ద ృష్టికి తీసుకువెళ్లాం అనంతరం అక్కడ అమరవీరుల స్థూపం చుట్టూ పక్కల బెస్టుమెట్టు లేనందున కొత్తగా బెస్ట్ మెట్టును నిర్మించా స్తూపం దగ్గర నీట్ గా లేనందుకు అమరవీరుల స్థూపానికి బేస్మెంట్ ఏర్పాటు చేసి కలర్లు వేసి బెస్ట్ మెట్టు ప్లాటారేం ఏర్పాటు చేశారు. అనంతరం ప్లాటారేం పైన
గ్రిల్లు పెట్టించి స్థూపానికి మెట్లు ఏర్పాటు చేస్తామని 13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీష వివరించారు. అనంతరం మా వార్డులో ఉన్న సమస్యను మంత్రి ద ృష్టికి తీసుకువెళ్తే మంత్రి తక్షణమే స్పందించి లక్ష రూపాయలు మైనరింగ్ పనులకు అమరవీరుల స్థూపానికి అందజేశారు.

# సేవల పారదర్శకతకు పెద్దపీట

**– మీసేవ కేంద్రాలపై కఠిన నిఘా వహించాలి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**– వీడియో కాన్ఫరెన్స్‌లో తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు**



**మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పనిచేస్తున్న మీసేవ కేంద్రాల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ సూచించారు.శుక్రవారం ఆర్డీఓ నవీన్‌తో కలిసి తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో నిర్వహించిన వీడియో కానారేన్స్‌లో ఆయన మాట్లాడారు. మీసేవ కేంద్రాల్లో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయకుండా, కేంద్రాల కార్యకలాపాలను అధికారులు తమ నియంత్రణలో ఉంచి నిత్యం పరిశీలించాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా పారదర్శక విధానంలో సేవలందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం ప్రజావాణి, కలెక్టర్ ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 22ఏ లో ఫారమ్%--%1, ఫారమ్%--%2 దరఖాస్తులను మరోసారి పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని, భూభారతి దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఎన్నికల ఓటరు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజలకు సమయానుకూల సేవలు అందించడంలో ఎవ్వరూ అలసత్వం ప్రదర్శించకూడదని మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు.

# రోడ్లపై ప్రమాదాలను నివారించడమే లక్ష్యం

**– ప్రతి ప్రాణం విలువైనది**

**– ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి**

**–హెల్మెట్ ధరించని వాహనదారులకు ఫైన్ లు తప్పవు**

**– జిల్లా డిటిఓ చిన్న బాలు నాయక్**

**–రెండో రోజు కొనసాగుతున్న రోడ్ సేఫ్టీ మాస ఉత్సవాలు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

రోడ్లపై ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ మాస ఉత్సవాలు, కొనసాగించడం జరుగుతుందని తద్వారా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను సైతం కాపాడుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా డిటిఓ చిన్న బాలు నాయక్ అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్ సేఫ్టీ మాస ఉత్సాలలో భాగంగా రెండో రోజు కలెక్టరేట్ వద్ద ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా వస్తున్నా.. వాహనాలను తనిఖీ చేస్తూ, హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేసి ఫైన్ వేయడం జరిగిందని రవాణా శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత నియమాలతో పాటు రోడ్డుపై ఎలాంటి ప్రికాషన్స్ వాడాలో వాహనదారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లాలోని పలు మండలాల లోని స్కూళ్లలో విద్యార్థి, విద్యార్థిలకు జాతీయ రోడ్డు మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రోడ్డు భద్రత నినాదాలతో కూడిన కరపత్రాలను వాహనదారులకు అందజేశారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ సీటు, బెల్టు వినియోగంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్నెస్ సర్టిఫికెట్ టాక్స్ రషీద్ భీమా పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు నడపనివ్వవద్దని తల్లిదండ్రులకు అధికారులు కోరారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న పేరెంట్స్ పై కేసులు నమోదు చేసి నూతన చట్టాలతో ఉక్కు



పాదం మోపి కేసులు నమోదు చేస్తే, తల్లిదండ్రులు ఊసులు లెక్కే పెట్టె అవకాశాలు ఉన్నాయని డి టి ఓ చిన్న బాలు నాయక్ హెచ్చరించారు. మాస ఉత్సవాల కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రుబీనా పర్వీన్ రవాణా శాఖ సిబ్బంది తదితరులు వాహనదారులు ఇతర అధికారులు పాల్గొన్నారు



# కొప్పునూర్ గ్రామంలో అంగన్ వాడీ ఆరోగ్య పోషణ దినోత్సవం



**చిన్నంబావి జనవరి 2 (ప్రజాజ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-3 గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం (విహెచ్ఎన్డి) మరియు అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ (ఏఎల్ఎమ్ఎస్ సి) సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.పౌష్టికాహార లబ్ధిదారులకు ఒక పూట భోజనం, టేక్ హోమ్ రేషన్ (టీహెచ్ఆర్) పంపిణీ చేశారు.అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి.మాటా ్లడుతూ,గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు.స్థానిక సర్పంచ్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా.పాల్గొన్నారు. కమిటీ సభ్యులు కేంద్ర పనితీరు, సేవలు.సమీక్షించి,ప్రభుత్వ పథకాలు అర్హులు సద్వినియోగం చేసుకోవాలని,అంగన్‌వాడీల ద్వారా అందే పౌష్టికాహారం గర్భిణీలు,శిశువులకు మేలు చేస్తుందని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ బిచ్చన్న,ఉపసర్పంచ్ సుదర్శన్ వీరి,అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, ఆశా కార్యకర్తలు ఉమ,ఈశ్వరమ్మ,బాలమణి,అమూల్య, గర్భిణీలు,బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లేశ్వరం వేంకల్ చెరువులలో చేపలను వదులుతున్న ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు అనుకల తెలుగు నరసింహ్మా

**కొల్లాపూర్ జనవరి 2 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలోని మల్లేశ్వరం మరియు వేంకల్ రెండు గ్రామాల చెరువులలో చేపలను ముదిరాజు జాలర్లు గ్రామ చెరువులలో చిన్న చేప పిల్లలను వదిలి ఎదుగుదల చేసుకోవడానికి ముదిరాజులకు లైసెన్సులు ఇచ్చి మత్స్యశాఖ అధికారుల ఆదేశాలు జారీ చేశారని గ్రామ పార్టీ అధ్యక్షులు వివరించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అనుకలి తెలుగు నరసింహ్మ ఆధ్వర్యంలో చిన్న చేప పిల్లలను చెరువులలో వదిలారు అధ్యక్షులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ముదిరాజుల జీవన ఉపాధి కొరకు చెరువులో చిన్న చేపలను వదిలి చేపలు ఎదుగుదల అయిన తర్వాత జీవన ఉపాధికి కోసం ఉచితంగా చేపల పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి మత్స్యశాఖ అధికారులు ముదిరాజులు క ృతజ్ఞతలు అనంతరం చిన్న చేప పిల్లలను జీవన ఉపాధి కొరకు చెరువులో గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి వదిలారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మదగం నరసింహ యాదవ్. గ్రామ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి అనుకలి తెలుగు పెద్ద కురుమయ్య, కోశాధికారి అనుకలి తెలుగు శ్రీనివాసులు, సంఘం సభ్యులు, మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బైపాస్‌లో రాంగ్ రూట్ ప్రయాణాలకు చెక్

- ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు ప్రారంభం
- రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన పోస్టర్ల విడుదల
- డివైడర్ కట్టింగులు తక్షణమే మూసివేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు





మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )
రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రూపొందించిన రోడ్డు భద్రత అవగాహన పోస్టర్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి సంబంధిత పోలీస్ అధికారులు, ట్రాఫిక్ విభాగ అధికారులతో కలిసి విడుదల చేశారు.
తదుపరి మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డులో ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను ఎస్పీ జానకి మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. బైపాస్‌లో పలుచోట్ల డివైడర్లను అక్రమంగా పగలగొట్టి రాంగ్ రూట్‌లో ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు ప్రయాణించడం వల్ల ఎదురెదురు ఢీకొనే ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆమె గుర్తించారు.
క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అక్రమంగా చేసిన డివైడర్ కట్టింగులను తక్షణమే మూసివేయాలని, అవసరమైన చోట్ల శాశ్వతంగా బలమైన డివైడర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బైపాస్ ప్రాంతంలో ట్రాఫిక్ నిఘాను మరింత కట్టుదిట్టం చేసి రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. డివైడర్లు పగలగొట్టి తప్పు మార్గాల్లో ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని, కొద్దిసేపు సమయం ఆదా చేసుకోవాలనే కారణంతో ప్రజల ప్రాణాలకు ముప్పు తేవద్దని ఎస్పీ ప్రజలకు సూచించారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీటీసీ డీఎస్పీ గిరి బాబు, ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## టీజీ టెట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

- ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణకు చర్యలు
- పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో గుంపులు, ర్యాలీలు, మైకులు నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : జిల్లా ఎస్పీ జానకి



మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో జనవరి 3 నుంచి జనవరి 20, 2026 వరకు నిర్వహించనున్న టీజీ టెట్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్%--%2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత)ను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా నిర్వహణ రోజుల్లో ఉదయం 7:30 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికిపైగా గుంపులుగా చేరడాన్ని నిషేధిస్తూ, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, మైకులు, డీజేలు, ప్రచార కార్యక్రమాలు పూర్తిగా నిషేధితమని ఎస్పీ స్పష్టం చేశారు. పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదనంగా పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కృషితోనే ఐఐఐటి విద్యార్థులకు ఉచిత డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ

-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి -మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్





మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ నగర పరిధిలోని వీరన్నపేట, కుమ్మరవాడ, బోయపల్లి, అప్పన్నపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టితో ఈ డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను స్వంత నిధులతో అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఎమ్మెల్యే ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. ఆయన కొనసాగిస్తూ, నియోజకవర్గంలో ఐఐఐటి, లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించబడటం ఎమ్మెల్యే నిరంతర కృషి ఫలితమని గుర్తు చేశారు. ఈ విద్యాసంస్థలు స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం సుగమం చేస్తున్నాయని పేర్కొన్నారు. మన నియోజకవర్గం నుంచి మరింత మంది విద్యార్థులు ఐఐటి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధించి జిల్లా, రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టం చేసి చదివి తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకోవాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాల్గవ తరగతి ఉద్యోగ మిత్రులు

- ఉద్యోగులు ఆరోగ్యంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి
- సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి
- కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )
నూతన సంవత్సరం సందర్భంగా నాల్గవ తరగతి ఉద్యోగ మిత్రుల బృందం ఈరోజు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మాట్లాడు తూ, కొత్త సంవత్సరంలో ఆయురారోగ్యాలతో పని చేసి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా లేదా ఎవరైనా సతాయించిన సందర్భంలో తన దృష్టికి నేరుగా తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, పరిపాలన ఎల్లప్పుడూ ఉద్యోగులతోనే ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఏ. నరేందర్, కార్యదర్శి టి. రామకృష?, రాజశేఖర్, రాధా, శ్రీనివాస్ బాబర్, చంద్రయ్య, నవాజ్, కృష?య్య, భిక్షపతి, ఎల్లమ్మ, మల్లేష్, శ్రీను, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా టూ టౌన్ పోలీస్‌ల అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజాజ్యోతి బ్యూరో )
రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు శుక్ర వారం టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో ఎస్సై విజయభాస్కర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ వినియోగం, రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరం, ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.
ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి అని సూచించారు. రోడ్డు భద్రతా 1నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు ప్రాణాలను కాపాడుకోవచ్చని టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు శాఖ చేపట్టిన రోడ్డు భద్రతా చర్యలను అభినందించారు.



# జిల్లా స్థాయి విద్యా - వైజ్ఞానిక ప్రదర్శన

**నారాయణపేట జనవరి 2(ప్రజాజ్యోతి ):**

విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ఆలోచనలకు రెక్కలు పెట్టేదిగా ఉండాలని, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే అసలైన లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా - వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"నాకు సైన్స్ అంటే ఎంతో ఇష్టం. ఇంజినీర్‌గా చదువుకున్నాను. కానీ సైన్స్ అంటే ఇతర విషయాలపై ఆసక్తి లేదన్నమాట కాదు. ప్రతి విషయం మన జీవితానికి ఉపయోగపడేదే" అని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ, నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేప ట్టడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.విద్యా ర్థులలో చిన్ననాటి నుంచే ప్రయో గాత్మక ఆలోచనలను ప్రోత్సహించాలి అని చెప్పారు. చిన్నప్పుడు తానే స్వయంగా స్విచ్ బోర్డ్ రిపేర్ చేయడానికి ప్రయత్నించి అది పూర్తిగా కాలిపోయిన అను భవాన్ని ఉదాహరణగా చెబుతూ - "ఫెయిల్ అవ్వడం తప్పు కాదు...ప్రయత్నించకపోవడమే తప్పు" అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.బాటిల్‌లో రంధ్రాలు పెట్టి నీటి ప్రవాహాన్ని పరిశీలించడం వంటి



చిన్న ప్రయోగాల ద్వారానే పెద్ద ఆవిష్కరణలకు పునాది పడుతుందని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తోందని, విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలో గడుపుతూ విజ్ఞానం సంపాదించాలని సూచించారు.కొడంగల్ నియోజకవర్గంలో త్వరలో బిర్లా ప్లానెటోరియం ఏర్పాటు కానుండటం గర్వకారణమని, అలాగే దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ లైబ్రరీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. "మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా చదువులో ముందుకు సాగాలి" అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. భారతదేశం జీడీపీ పరంగా ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని, ఇంకా ముందుకు వెళ్లాలంటే విజ్ఞానం కీలకమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ - జాతీయ సైన్స్ ఫిక్షన్ దినోత్సవం రోజున ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ, సైన్స్ లేకుండా ఆధునిక జీవితం అసాధ్యమని, రోబోటిక్ టెక్నాలజీ, ఆటోమేషన్ వంటి రంగాల్లో భారత్ ముందుకు వెళ్తోందని అన్నారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో నోబెల్ బహుమతులు సాధించే శాస్త్రవేత్తలు ఈ జిల్లానుంచే రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ మాసోత్సవాల పోస్టర్లు, ఇన్‌స్పైర్ అవార్డ్స్ - 2024-25 ప్రదర్శనలను కలెక్టర్ ప్రారంభించారు.సౌర సైకిల్, ఆటోమేటిక్ ఇంజిన్ లాకింగ్ సిస్టం, ఫ్లడ్ ప్రొటెక్ట్ హోమ్, స్మార్ట్ షూ, రీ-ఫారెస్టేషన్ డ్రోన్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్ వంటి వినూత్న ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతిని ధులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పెద్ద సం ఖ్యలో పాల్గొ న్నారు."సైన్స్ నేర్చుకోండి... ప్రయోగాలు చేయండి... విఫలమైతే భయపడకండి... అదే విజయానికి తొలి మెట్టు"అన్న సందేశంతో ఈ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, ఎంపీపీ శివారెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్ , ఏం ఓ వో విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఎంఈఓలు బాలాజీ, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, వెంకటయ్య, మధ్యాహ్న భోజన పథకం సమన్వయకర్త యాదయ్య శెట్టి, ప్రవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. సుదర్శన్ రెడ్డి, ట్రెస్మా రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కుమార్, తపస్, పి ఆర్ టి యు సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాకు చెందిన జీ హెచ్ ఎంలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ ఎం. బాలపిరు పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి చేతుల మీదగా వేతనాలు అందజేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉండాలి అంటే పారిశుద్ధ్య కార్మికులు క ృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు స్వఛ్ఛ వీపనగండ్ల గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పాలకవర్గం ప్రజలు కార్మికులు అందరూ కలిసి క ృషి చేయాలని వారు పిలుపునిచ్చారు గ్రామ అభివ ృద్ధిలో పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు క ృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వాటర్ మ్యాన్ శివరాజు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి నిరంతరం తపిస్తున్న సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్



**రేవల్లి, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):**

రేవల్లి మండలం కేశంపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ నిరంతరం క ృషి చేస్తున్నారు. గ్రామ అభివ ృద్ధిలో భాగంగా ప్రతి వాడ శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ కార్మికులతో కలిసి దగ్గరుండి పనులు చేయిస్తున్నారు.

ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. ప్రజల సహకారంతోనే గ్రామ అభివ ృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు. గ్రామాభివ ృద్ధికి సర్పంచ్ చేస్తున్న క ృషిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.



## దొరేపల్లి గ్రామంలో ఉపాధి కూలీల ధర్నా ర్యాలీ

మద్దూరు మండల ప్రతినిధి ప్రజా జ్యోతి జనవరి02:నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని దొరేపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ వ ృత్తిదారుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ కె. రాములు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు ధర్నా ర్యాలీ నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబిజి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని,అలాగే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముఖ్యంగా మీదిగేరి పెద్ద అంజిలమ్మ, మీదిగేరి చిన్న అంజిలమ్మ, ఎడ్లరెడ్డప్ప,కిష్టమ్మ,ఎడ్లపద్మ,జములమ్మ,నర్సమ్మ, మీది గేరి




శిరీష,మీది గేర్ అంజిలమ్మ, ఎడ్ల మంగమ్మ తదితరులు పాల్గొని తమ సమస్యలను గళమెత్తారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని నాయకులు ఈ సందరరేగా కోరారు.

## కొల్లాపూర్ ఎస్సై బాధ్యతల స్వీకరణ

**కొల్లాపూర్ జనవరి రెండు ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ కొత్త ఎస్సైగా బి సురేష్ శుక్రవారం రోజు పోలీస్ స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు ఎక్కడ విధులు నిర్వహించిన ఎస్సై రిషికేష్ను వనపర్తికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సురేష్ ను నియమించారు. కొల్లాపూర్ స్టేషన్లో ఎస్సై బాధ్యతలు తీసుకున్న తరుణంలో రిజిస్టర్లో సంతకం చేస్తున్నా ఎస్సై సురేష్.

